THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd 1926 101947 సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No H 92

గోలకొండ పత్రిక చందాలు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా నీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

నంపుటి: 19 సంచిక: 64 ** హైదరాబాదు, శుక్రవారం 11-3-1966 ** 4 పేజీలు 7 పైసలు

భావినగరాలకు ప్లాస్టిక్ సురుగు ఇళ్ళు

స్టుట్‌గర్టు, మార్చి 10: "బయో టెక్నిక్" విధానముతో, పశ్చిమ జర్మనీలోని స్టుట్‌గర్టుకు చెందిన 86 సంవత్సరాల వాస్తు శాస్త్రజ్ఞుడు యుజాల్ఫ్ డోర్ నన్ కొత్తరకం "రెడిమేడ్" ఇళ్ళను రూపొందించాడు. ఇంకమట్టి, ప్లాస్టిక్ సురుగులు కలసిన "బయోటన్" ద్రవం ఈ గృహాల నిర్మాణానికి ఉపయోగించబడుతుంది. ఇరువులో సిమెంటులో ఆరోపంకు. దృఢతత్వములో సిమెంటుకు దిన్నర రెట్లుగల బయోటన్‌తో నిర్మితమయ్యే ఈ గృహాల్లో నివసించే వారికి బయట వాతావరణాన్ని గూర్చి కేడగ ఏమాత్రం ఉండదు. (యు. పి. యస్.)

బెంగాల్‌హర్తాళ్: పోలీసులు సైనికులు కాల్పుల్లో 11మందిమృతి

స్తాంబొలిక్‌తో ఇందిరాగాంధి చర్చలు

శాస్త్రీయ పరిశోధనల్ని శాంతియుత ప్రయోజనాలకే పరిమితం చేస్తామని రష్యా ప్రధాని లేఖ

న్యూఢిల్లీ, మార్చి 10

ఈ వారాంతరంలోగా కొయిరోలో యు. ఎ. ఆర్, యుగోస్లావియాలు పర్యాటుచేయతల పెట్టిన అలీనరాజ్యాల సమావేశం జరిగే సూచనలు కనిపించడములేదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

నేడు రాజధానికివచ్చిన యుగోస్లావియా ప్రధాని పీటర్ స్తాంబొలిక్, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిల మధ్య జరిగిన చర్చల ధోరణినిబట్టి కొయిరోలో అలీన రాజ్యాల శిఖరాగ్ర సమావేశం త్వరలో జరిగే సూచనలు లేవని అభిజ్ఞులు అంటున్నారు.

నిన్న యు.ఎ.ఆర్. రాయబారి ఈ విషయంపైనే విదేశాంగమంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌ను కలిశాడు. కొయిరోలో మార్చి 21న ఈ సమావేశం జరగాలని తొలుత ఉద్దేశింపబడింది.

పీటర్ స్తాంబొలిక్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈవేళ 45 నిమిషాలు చర్చలుపాల్గొంటారు. ఇరువురూ వీటాన్నం వ్యవహారం, అఫ్గాన్ సంఘటనలు పరిశీలి చినట్లు తెలుస్తున్నది. నేటిచర్చలు ప్రాపంచిక స్వభావం కలవనీ రేపు ఈ చర్చలు కొనసాగుతాయనీ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఉభయప్రధానులూ అలీనరాజ్యాల వైఖరులను కొనసాగించి అలీన తత్వం పెంపొందించాల్సిన అవశ్యకతను అంగీకరించినట్లు తెలుస్తున్నది

నేడు పీటర్ స్తాంబొలిక్ భాట్మండు నుండి రాజధాని చేరారు.

సోవియటు డిప్యూటీ విదేశాంగ మంత్రి రాక

నేడు భాట్మండు వెళ్తూ రష్యా డిప్యూటీ విదేశాంగమంత్రి ఎన్. పి. ఫెడొరెంకో న్యూఢిల్లీలో ఆగి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధినికలిసి మాట్లాడాడు. ఈ చర్చలకు విదేశాంగమంత్రి స్వర్ణసింగ్, రష్యా రాయబారి టెరెడిట్సోవులు హాజరయినారు. ఫెడొరెంకో రష్యా ప్రధాని కోసిగిన్ నుండి తెచ్చిన లేఖను ప్రధాని ఇందిరాగాంధికి అందజేశాడు. కాస్మిక్ పైన్స్, ఇతర శాస్త్రీయ పరిశోధనలను రష్యా శాంతియుత ప్రగతిదాయక చర్యలకే వినియోగిస్తుందిగాని వినాశనానికి వినియోగించదనీ ఇందుకయి అని ప్రయత్నాలూ రష్యా చేస్తుందనీ ఆ లేఖలో ఉంది. చంద్రమండల దృశ్యాలు శ్రీమతి ఇందిరా గాంధికి ఫెడొరెంకో అవగాహనం చేశారు.

ఫెడొరెంకో రేపుభాట్మండు వెళ్తాడు.

....

బందోద్కర్ మంత్రి వర్గం

రాజీనామా నివ్వాలని స్టీరింగ్ కమిటీ తీర్మానం

పాట్నా, మార్చి 10

బందోద్కర్ మంత్రి వర్గం రాజీనామా నివ్వాలని మహారాష్ట్ర వారి గోమంతక్ పార్టీ స్టీరింగ్ కమిటీ తీర్మానించింది.

పార్టీ పర్యవేక్షణ అదుగురు సభ్యులు గల సబ్ కమిటీ సమర్పించిన రిపోర్టును పరిశీలించిన తర్వాత స్టీరింగ్ కమిటీ ఈ నిర్ణయానికి వచ్చింది. సమావేశంలో తీవ్రమైన వాగ్వివాదం చెలరేగింది.

సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ బందోద్కర్ అధ్యక్షత వహించారు. ఈ తీర్మానానికి అనుకూలంగా అదుగురు ఓటు చేశారు. నలుగురు వ్యతిరేకించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ బందోద్కర్ ఓటు చేసే వీలు లేకపోయింది.

సాధారణ ఎన్నికలలో గోవాలో కూడా ఎన్నికలు జరుపాలనీ, అదే సమయంలో దీని భవితవ్యాన్ని తేల్చాలనీ స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రధానిని కోరుతేగాక, వారి హామీని కూడా పొందాలని నిశ్చయించారు

తనగొయ్యి తానే త్రవ్వుకున్న బియ్యం వర్తకుడు

హైదరాబాద్, మార్చి 10

168 బస్తాల బియ్యం దొంగిలించి పై పెచ్చు బియ్యంబస్తాల చోరీ జరిగినట్లు పోలీసులకు తప్పుడు ఫిర్యాదు కావించిన ఒక వ్యాపారస్తుని అతని అనుయాయిని నేడు నగర పోలీసులు అరెస్టు చేశారు. ప్రత్యేక దర్యాప్తు దళం వారు నీలుచేసిన తన గోదాము కాలాలనుతానే బద్దలుకొట్టి అందుండి ఆ వర్తకుడు బియ్యం బస్తాలు తరలించి తానే పోలీసులకు ఫిర్యాదు చేశాడట.

నిజాం దాబాద్‌లోని దుకాణాలలో చోరీ చేస్తున్న నల్లురి ముఠాను కూడా పోలీసులు నేడు అరెస్టు చేశారు. వీరి వద్ద 2 వేలు విలువచేసే ఆస్తి దొరికింది.

+

నరిహద్దుల్లోకి మిజో విద్రోహుల పరారీ

భారత భద్రతా దళాల గణనీయ పురోగమనం

షిల్లాంగ్, మార్చి 10

అస్సాంలోని మిజోకొండల జిల్లాలో విద్రోహులను అణచడంలో భారత భద్రతా దళాలు గణనీయమైన విజయము సాధించాయని తెలుస్తున్నది. భద్రతా దళాలు ముందుకు పోతున్న కొద్దీ మిజో తిరుగుబాటుదారులు తూర్పున చిన్‌కొండల్లోకి, దక్షిణాన అరకాన్ ప్రాంతంలోకి, పశ్చిమాన తూర్పు పాకిస్తాన్‌లోకి పారిపోవడానికి అనువుగా సరిహద్దులకు పరారీ అవుతున్నారు.

ఈ సరిహద్దులలో మిజో విద్రోహులను అటకాయించడానికి కూడా సైన్యం పురోగమిస్తున్నది.

బొంబాయి కార్మికుల సమ్మెవల్ల అన్ని రంగాల్లో రోజుకు 97లక్షలు నష్టం

బొంబాయి, మార్చి 10

బొంబాయిలో కార్మికుల సమ్మెమూలంగా రోజుకు 52లక్షల విలువచేసే వస్త్రంఉత్పత్తి, 11లక్షల విలువచేసే మాలుఉత్పత్తి దెబ్బతింటున్నది. ఫిబ్రవరి 28నుండి బొంబాయి కార్మికుల సమ్మె సాగుతున్నది.

ఈవరిశ్రమలో సమ్మెవల్ల ఎక్సయిజు పన్నుకింద ప్రభుత్వానికి 10 లక్షలు కోల్పోవడం ప్రతిరోజూ లభించే ధనంకూడా నష్టమవుతున్నది. విదేశాలకు ఎగుమతిఅయ్యే వస్త్రంలో సగం వస్త్రం-అంటే ఏడాదికి 50 కోట్లు విలువచేసే వస్త్రం బొంబాయి మిల్లుల నుండే లభిస్తుంది. కాగా సమ్మెవల్ల ఈ ఎగుమతులకు అవసరమయ్యే వస్త్రం లేక రోజుకు 8లక్షల దాకా విదేశీ మారక ద్రవ్యాదాయం లో ఏస్తున్నట్లు అంచనా వేశారు.

అన్నిరంగాలలో నష్టంతో పాటు కార్మికులు తమవేతనాలకింద రోజుకు 16 లక్షల రూపాయలు నష్టపోతున్నారు కూడా

మిల్లుయజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఎల్. ఎన్. విజయనగర్ నేడు విలేఖరులగోష్ఠిలో ఈవివరాలు అందజేశారు.

పంజాబ్ కొండప్రాంతాలు హిమాచల్ ప్రదేశ్‌లో లీనీకరణ

సుబాఏర్పాటును గురించి శ్రీకామరాజ్ సూచన: ఉన్నత స్థాయిలో అవసర చర్యల పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 10

ప్రత్యేక పంజాబీ రాష్ట్రము ఏర్పాటుకు కాంగ్రెసుకార్యవర్గము తీర్మానించిన దృష్ట్యా కేంద్ర ప్రభుత్వము ప్రాథమికంగా ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి తీసుకోవలసిన చర్యలను నేడు పరిశీలించడము ప్రారంభించిందని తెలుస్తున్నది.

అయినా ఈ చర్యలను నిర్ణయించడానికి మరికొన్ని రోజులు పట్టవచ్చును.

భారత యూనియన్‌లో 17వ రాష్ట్రం కానున్న తూర్పుపంజాబీ సుబాను ప్రస్తుత పంజాబ్ రాష్ట్రము నుండి విడదీసి సరిహద్దులను నిర్ణయించేందుకు ఒక ఉన్నతాధికార కమిటీని నియమించాలా అనేది ప్రస్తుతము పరిశీలనలో ఉంది-

ప్రత్యేక రాష్ట్రము స్వరూపస్వభావాల గురించి చర్చలు జరుపుతున్న హుకుంసింగ్ కమిటీ నేడు తమ చర్చలను ముగించింది- మార్చి 15న యీ కమిటీ మళ్ళీసమావేశము కానున్నది- కమిటీ తన నివేదికను రూపొందించిన తర్వాత సరిహద్దునిర్ణయము సమస్యను పరిశీలిస్తారు-

ఈలోగా, పంజాబీసుబాపై ఉన్న ప్రస్తుత మంత్రివర్గ కమిటీ కొనసాగుతుంది- ఈకమిటీలో శ్రీ నందా, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ చ్యవన్, శ్రీజగజీవన్ రామ్ సభ్యులుగా ఉన్నారు-

నేటి ఉదయము కేంద్రమంత్రివర్గం లాంఛనముగా ఒక సమావేశము జరిపింది- ఆతర్వాత జరిగిన సాధారణ సమావేశములో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, హోంశాఖమంత్రి శ్రీ నందా కార్యవర్గము చేసిన తీర్మానం గురించి మంత్రివర్గ సభ్యులకు వివరించి చెప్పారు-

పంజాబీసుబా ప్రత్యేక రాష్ట్రము ఏర్పాటుకు తీసుకొన్న నిర్ణయం పట్ల అధిక సంఖ్యాకులైన సభ్యులు హర్షం ప్రకటించారు- ఒక జటిల సమస్య పరిష్కారమైనందుకు వారంతా తృప్తిని వెలిబుచ్చారు. వెంటనే నూతన రాష్ట్రము ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు-

శ్రీ కామరాజ్ ప్రకటన

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె-కామరాజ్ నేడు ప్రత్యేక పంజాబీ రాష్ట్రముపై ఒక ప్రకటనచేస్తూ పంజాబీ అధికార భాషగా ప్రత్యేక పంజాబ్ రాష్ట్రము ఏర్పడిన తర్వాత, అక్కడి కొండ ప్రాంతాలను హిమాచల్ ప్రదేశ్‌లో విలీనము చేస్తామని వెల్లడించారు:

ఇక్కడ నేడు పత్రికా విలేఖరులు నిన్న కాంగ్రెస్ కార్యవర్గము ఆమోదించిన తీర్మానంపట్ల శ్రీ కామరాజ్ స్పష్టీకరణను కోరినపుడు ఆయన పయి అంశం వెల్లడించారు.

పంజాబ్‌లోని హర్యానా ప్రాంతం పంజాబీ భాషను అధికారభాషగా అంగీకరిస్తే నూతన రాష్ట్రములోనే వుండిపోవచ్చునని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు

భారతదేశంలో భాషారాష్ట్రాలను ఏర్పర్చిన తర్వాత అదే సూత్రాన్ని పంజాబ్‌కు కూడా వర్తింప చేశాము, కాని పంజాబ్‌ను విభజించే అవకాశం లేకపోతేలేదని తాను పూర్తిగా అంగీకరించానని శ్రీ కామరాజ్ అన్నారు.

సంత్ ఫతేసింగ్ హర్షం

పంజాబీభాషగా ప్రత్యేక పంజాబు రాష్ట్రం ఏర్పాటుకు గత రాత్రి కాంగ్రెస్ వర్కింగ్ కమిటిచేసిన తీర్మానంపై సంత్ ఫతేసింగ్ నేడు తమహర్షం వెలిబుచ్చారు. కార్యవర్గం నిర్ణయం పట్ల తనహర్షం ప్రకటిస్తున్నానని, పంజాబీల తరపున శ్రీ కామరాజుకు అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

మాస్టర్ తారాసింగ్ అసంతృప్తి

పంజాబీభాషగా ప్రత్యేక పంజాబీ రాష్ట్రం ఏర్పాటుకు తాను హర్షం వెలిబుచ్చలేనని, పంజాబీసుబాలో మెజారిటీ సిఖులే వుండాలని, ఇవుడున్న పంజాబు రాష్ట్రంలో కొన్ని మార్పులుచేసి పంజాబీసుబా ఏర్పర్చాలని, హిందువులు మెజారిటీగావున్న ప్రాంతాలను ఆసుబాలో కలుపకూడదని మాస్టర్ తారాసింగ్ నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జలంధర్‌లోని అన్ని హిందూ వ్యాపార కేంద్రాలు, వాణిజ్యసంస్థలు పంజాబీసుబా నిర్మాణాన్ని సిఫారసు చేస్తూ కాంగ్రెసు కార్యవర్గం కావించిన తీర్మానానికి నిరసనగా నేడు మూసివేయబడ్డాయి.

సుబా ఏర్పాటుకు జనసంఘ వ్యతిరేకత

సంఘ కార్యదర్శి నిరశన ప్రతం

అమృతసర్, మార్చి 10

పంజాబు సుబా ఏర్పాటును వ్యతిరేకిస్తూ, పంజాబు జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యజ్ఞదత్త శర్మ అమరణ నిరశన దీక్షను ప్రారంభించారు.

వీరు నిన్న ఉదయం 7-30 గంటలకు డౌక్ మైదానంలో ప్రతం ప్రారంభించారు. ఈ ప్రదేశంలో పవిత్ర గంగాజలంలో ఉప్పు, నిమ్మరసం మిశ్రమమేకలిపి శ్రీశర్మ తీసుకుంటారు.

నిరశనవ్రత దీక్ష నిర్ణయం ప్రకటించబడిన సభకు 15000 మంది ప్రజలు హాజరయినారు.

పంజాబును మరొకసారి విభజించటాన్ని వీరు వ్యతిరేకిస్తున్నారు. పంజాబును విభజించటం అంటే, దాని సహజ సువదలనూ, శక్తులనూ విభజించటమేనని శ్రీ శర్మ అన్నారు.

పంజాబు భారతదేశపు అయుధమని దీని విభజనవల్ల దేశరక్షణ దెబ్బతింటుందని శ్రీ శర్మ వాదించారు.

మహబూబ్‌నగరులో మహిళాసభవారి హాస్టలు

హైదరాబాదు, మార్చి 10

లక్షా ఇరవై మైదువేల రూపాయల వ్యయంతో మహబూబునగరులో ఆంధ్ర మహిళా సభవారు మంత సానుల హాస్టలు నిర్మించదలచారు

భవన నిర్మాణానికి మహబూబు నగర మునిసిపాలిటీ మూడు మొక్కల స్థలాన్ని ఉచితంగా ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం లక్షా ఇరవై వేల రూపాయల గ్రాంటును ఇవ్వ నిశ్చయించింది.

రాజకుమారి ఫాతిమా మొక్క రంగూ ఈ భవనానికి మార్చి 18 వ తేదీన శంకుస్థాపన చేస్తారు

ఈ హాస్టలులో ఆరవై మంది విద్యార్థులకుతర్ఫీదుఇచేవిలుకల్పించబడుతుంది

ఒక్కొక్క విద్యార్థికి కేంద్ర ప్రభుత్వం నెలకు ఆరవై రూపాయల చొప్పున వేతనం ఇస్తుంది.

హుగ్లీజిల్లా 11 ప్రదేశాల్లో కర్ఫ్యూ

కేంద్రహోంమంత్రి బెంగాల్ పర్యటన వాయిదా

కలకత్తా, మార్చి 10

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం మొత్తంలో నేడు జరిగిన ఒక రోజు హర్తాళ్ సందర్భంగా హుగ్లీ, బర్ద్వాన్ జిల్లాలలో తీవ్రముగా అల్లరులు చెలరేగి పోలీసులు సైనికులు కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో దాదాపు 14 మంది చనిపోయారు. పలువురు గాయపడ్డారు. హుగ్లీ జిల్లాలోని 11 మున్సిపల్ ప్రాంతాల్లో రాత్రి 6 నుండి ఉదయము 6 వరకూ వారముదినాలు కర్ఫ్యూ విధించబడింది.

ప్రభుత్వ ఆహార విధానానికి నిరసనగా ఇటీవల జిల్లాలో (24 పర్గణాల జిల్లా)లో పోలీసులు జరిపిన కాల్పుల పయి న్యాయవిచారణ జరపాలనే డిమాండ్‌తో ప్రజాసోషలిస్టుపార్టీ ఇంకా తొమ్మిది ప్రతిపక్షాల ఐక్య ఫ్రంట్ ఇచ్చిన పిలుపు దృష్ట్యా నేటి నేకువజామునే హర్తాళ్ మొదలైంది.

క్రమంగా హర్తాళ్ అల్లరులకుదారి తీసింది- ప్రదర్శకులు ప్రధానముగా రైల్వే స్టేషన్‌లపై దాడి చేసి రైల్వే ఆస్తినిధ్వంసగులపెట్టారు. హుగ్లీ జిల్లాలోని ఉత్తరపారా, సీరాంపూర్ పారిశ్రామిక ప్రాంతాలలో ఈఅల్లరులు తీవ్ర రూపం ధరించాయి-

ఈసంఘటనలపై పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ హుగ్లీ జిల్లాలోని కొన్నాగర్‌లో ప్రదర్శకుల గుంపు దాడిచేసినపోలీసు సబ్ ఇన్స్పెక్టరును చంపివేశారని ముఖ్యమంత్రి శ్రీ పి- సి- సేన్ వెల్లడించారు- 10 మంది పోలీసు డివిజన్ రైల్వేలోని కొన్నాగర్ స్టేషన్‌వద్ద పోలీసుల కాల్పులలో మరణించారు- బర్ద్వాన్‌లోని రైల్వేడివిజన్ సూపరింటెండెంటు కార్యాలయంపై గుంపు దాడిచేసినపుడు పోలీసులు కాల్పులు జరపగా ఒకవ్యక్తి చనిపోయాడు-

కలకత్తా మహానగరం, చుట్టుపక్కల ప్రాంతాలలో మామూలుగా పరిస్థితి ప్రశాంతంగా వున్నా అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరిగాయి- సివిల్ పోలీసు సహాయార్థంపై సైనికదళాలు మరియార్థం ప్పించారు. సాయంత్రం 24 పర్గణాలజిల్లాలో అకస్మాత్తుగా విద్యుచ్ఛక్తి ఆగిపోయి నందున జాదవపూర్, బెహాలా, మాటియాబుర్జ్ ప్రాంతాలు అంధకారములో మునిగిపోయాయి.

కర్ఫ్యూ అమలు

బ్యారెక్‌పూర్ సబ్‌డివిజన్ (24 పర్గణాల జిల్లా) మొత్తములో నేటి సాయంత్రము 8 గంటలనుండి రేపు ఉదయమువరకు కర్ఫ్యూ విధించారు. ఈ ప్రాంతాలలో 144 సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలనుకూడా జారీ చేశారు. వారము దినాల కర్ఫ్యూ విధించిన హుగ్లీజిల్లాలోని 11 మునిసిపల్ ప్రాంతాలు ఇవి: ఉత్తరపారా, కొట్రాంగ్, కోనాగర్, రిషా, సీరాంపూర్, విద్యావతి, చంపాదనీ, భద్రేశ్వర్, చంద్రనాగూర్, చిన్సురా, బన్స్‌బేరియా.

కలకత్తా తదితర ప్రాంతాలలో పరిస్థితి దిగజారి, శాంతి భద్రతలు క్షీణిస్తున్నందువల్ల సైనిక దళాలు పిలిపించబడినాయి కొన్ని ప్రాంతాలలో పరిస్థితిని అదుపులోకి తేవడానికి పోలీసులు, సైనికులు ప్రతి చర్యలు తీసుకున్నారు. హుగ్లీజిల్లా భద్రతాదళాలు ఈరాత్రి సైనికులు కాల్పులు జరిపినట్లు తెలిసింది కూడా-

బాష్పవాయు ప్రయోగం

ఉత్తర కలకత్తా నగరంలోనిబిడారి వీధి ప్రాంతములో అల్లరిమూకలు ఒక పోలీసు వ్యాన్‌పై రాళ్లు విసిరారు. ఒక అంబులేన్స్ వ్యాన్‌కు నిప్పుపెట్టారు. అప్పుడు పోలీసులు మూకను చెదరగొట్టడానికి బాష్పవాయువుషెల్స్‌ను ప్రయోగించారు.

సాయంత్రం 8 గంటల తరువాత హౌరాలో బి. బలరాంపూర్ కార్తాల్లా రోడ్డువద్ద హింసకు దిగిన గుం

(చివ

18-3-66 శుక్రవారం ఉ॥ 11-30 గం.

బొంబాయి, కలకత్తా సి. పి., సి. ఐ. రాజస్థాన్ ఢిల్లీ, యు. పి. లలో

"కాజల్"

అందనగర వాసుల పొగడ్తలతో

కల్పనాలోక్స్: కాజ

★

భూమిచట్టాల ఏకీకరణకు వచ్చేసమావేశంలో ప్రత్యేకబిల్లు

రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి వెల్లడి: రెవెన్యూ పద్దులకు ఆమోదం

హైదరాబాద్, మార్చి 10

ఆంధ్ర-తెలంగాణ ప్రాంతాలలో భిన్నముగా ఉన్న భూమి చట్టము, భూమి శిస్తు చట్టము, కరువు చట్టము మొదలైనవాటిని ఏకీకరించి మొత్తం రాష్ట్రానికి ఒకేమాదిరి చట్టాలను రూపొందించాలనే ప్రతిపాదనను ప్రభుత్వము పరిశీలిస్తున్నదని నేడు శాసనసభలో రెవిన్యూమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి ప్రకటించారు.

ఈనూతన చట్టాలపై వచ్చే శాసనసభా సమావేశములో ప్రతిపాదనలు ప్రవేశపెట్టి అవసరమైన మార్పులను కూడా చేసే ఆలోచన ఉందని ఆయన చెప్పారు.

భూమి రెవిన్యూ బడ్జెట్ డిమాండ్లపై సాగుతున్న చర్చకు మంత్రి సమాధానమిచ్చిన తర్వాత ప్రతిపక్షాల కోత తీర్మానాలు ఓటింగ్‌లో వీగిపోయాయి. ఆతర్వాత రూ. 8కోట్లకు పైగా ఉన్న డిమాండ్లకు సభ ఆమోదము తెలిపింది.

పేద్దము చేస్తున్న రైతులకు రక్షణ కల్పించడానికి వచ్చే శాసనసభా సమావేశములో ఈనాముల రద్దు చట్టము సవరణకు బిల్లును ప్రతిపాదిస్తామని మంత్రి చెప్పారు.

పేదాలకి పనికివచ్చే 7 లక్షల ఎకరాల బంజరు భూమిని ఇంకా రైతులకు పంచవలసిన అవసరముంది. సైనిక దళాల వ్యక్తులకు, మాజీ సైనికులకు బంజరు భూములను కేటాయించే నిమిత్తము గత సంవత్సరము ఈభూముల పంపకము కార్యక్రమం ఆగిపోయింది. ఆయాజిల్లాలలో సైనిక నిబ్బందివ్యక్తులకు భూమి కేటాయింపు జరిగి పోయినది కనుక ఇక మళ్ళీ బంజరు భూముల పంపకము ప్రారంభము కాగలదని రెవిన్యూమంత్రి వెల్లడించారు.

పరిపాలనా సంస్కరణల కమిటి రెవిన్యూబోర్డు రద్దుపై సిఫార్సు చేసినదని, సిఫార్సులను ప్రత్యేకముగా విడిగా చర్చించిన తర్వాత ప్రభుత్వం నిర్ణయము తీసుకోడము జరగగలదని ఆయన వివరించారు.

డిమాండ్లపై జరిగిన చర్చ సందర్భములో రెవిన్యూబోర్డును రద్దు చేయాలని, అదనపు భూమిశిస్తును ఉపసంహరించుకోవాలని, బంజరు భూముల పంపకము జరగాలని సభ్యులు డిమాండ్ చేశారు.

శ్రీ భట్టము (శ్రీ రామమూర్తి (కాం) కరువు చట్టాన్ని పునః పరిశీలించాలని కోరారు. శ్రీ పరమేశ్వరరావు (కమ్యూ) రెడిమేడ్ దుస్తులపై, నోట్ బుక్కులపై అమ్మకము పన్నును రద్దు చేయాలని, డిమాండ్ చేశారు.

శ్రీ కృష్ణంరాజు బహదూర్ (కాం) నీటివనరులను స్వాధీనము చేసుకోవాలని, ఎస్టేట్లను పునరుద్ధరించాలని జమీందార్లకు ఇస్తున్న నష్టపరిహారాన్ని ప్రస్తుతము వాయిదావేసి కాటకప్రాంతాలలో వాటిని వినియోగించాలని కోరారు.

శ్రీ ఎం. ప్రసాద్‌రావ్ (కమ్యూ) మాట్లాడుతూ భూసంస్కరణల చట్టం అమలును విమర్శించారు.

....

'లేపాక్షి' నాటకానికి రూ. 3 వేలు బహుమతి

సంగీత నాటకఅకాడమీ నాటక రచనల పోటీ ఫలితాలు

హైదరాబాద్, మార్చి 10

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ నిర్వహించిన నాటక రచనల పోటీలో ప్రొద్దుటూరు వాస్తవ్యులు శ్రీ దేవళ్ళ సత్యనారాయణ రచించిన నాటకం "లేపాక్షి"కి ప్రథమ బహుమతి లభించింది. వీరికి రూ. 3వేలు బహూకరిస్తారు.

ద్వితీయ బహుమానం రు. 2 వేలు సమంగా ఈ క్రింది ఇద్దరు రచయితలకు పంచుతారు ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ నందా లక్ష్మీనారాయణకు చెందిన "త్యాగమయి" మచిలీపట్టణానికుచెందిన శ్రీ కందికొండ సత్యనారాయణశాస్త్రి రచించిన నాటకం "తిమ్మరుసుమంత్రి" పై బహుమానాన్ని పొందాయి.

సంత్ ఫతేసింగ్ హర్షం

పంజాబీభాషగా ప్రత్యేక పంజాబు రాష్ట్రం ఏర్పాటుకు గత రాత్రి

ఒలింపిక్ పెన్స్ మిక్కిలి పొగడై పడి. దృఢమైనవి. విశేషమైనవి మూడాలు కలవు. మరుగూ వ్రాయును. వెల: రు. 2/65 పై. పోస్ట్ తప్పకుండా లభించు. జాన్ అండ్ కం. 58/59 బ్రిడ్జ్ రోడ్, కరాచీ-30 ఏ. ఎస్. అన్ని ముఖ్యపట్టణాల్లో లభించును.

అంజలి
అనరల్ బజార్, సికింద్రాబాద్
ఫోన్: 74815
వేడు, రేపు, ఆదివారం ప్రతిరోజు
ఉదయం 10-30 గంటకు
శభాష్ రాజు
(తెలుగు)
కాం: నాగేశ్వరరావు, రాజమహేంద్రవరం.
రేట్లు: 50 పై. రు. 1/-, రు. 1-40 మరియు 1-80.

16వ వారం

చాంద్రీ విశ్వావసు సం॥
ఫాల్గున కృష్ణ పంచమి
సా 5-40 విశాఖ తె 4-51
ఉద 10-43 మొ: 12-18 వరకు
(శాలివాహనశకము: 20-12-1887)
11-3-1966 శుక్రవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

11 మార్చి 1966 శుక్రవారం

పంజాబీ సుబా

—(o)—

పంజాబీ రాష్ట్రాన్ని ప్రత్యేక పంజాబు రాష్ట్రాన్ని యేర్పాటు చేయడానికి అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గము అంగీకరించినది. మొన్న మార్చి 9 వ తేదీనాడు ఢిల్లీలో జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశములో యీ నిర్ణయము తీసుకొనబడినది. పంజాబీ భాషీయులకు సంబంధించినంతవరకు మొన్న ఢిల్లీలో మూడు గంటలపాటు జరిగిన అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గ సమావేశము చరిత్రాత్మకమైనదని చెప్పవచ్చును. 1956 వ సంవత్సరములో జరిగిన రాష్ట్రాల పునర్విభజన ఫలితముగా దేశములోని ప్రధాన భాషల వారందరికిని దాదాపుగా ప్రత్యేకమైన భాషా ప్రయుక్త రాష్ట్రాలు యేర్పడినవి. 1956 లో ద్విభాషా రాష్ట్రముగా మిగిలిపోయిన బొంబాయి తరువాత కొంత కాలానికి, శ్రీమతి ఇందిరా గాంధి కాంగ్రెసు అధ్యక్షురాలుగా ఉన్న సమయములో, మహారాష్ట్ర—గుజరాతు రాష్ట్రాలుగా భాషా ప్రాతిపదికమీద విభజించబడినది.

ఇక, యీ విధముగా భాషా ప్రాతిపదిక మీద విభజన కాకుండా మిగిలిపోయిన ప్రాంతము బహుశా పంజాబ్ ఒక్కటే. మొన్నటి కాంగ్రెసు కార్యవర్గ సమావేశపు నిర్ణయంతో, శ్రీమతి ఇందిరాగాంధి సఫలత్వములో, పంజాబ్‌ను భాషా ప్రాతిపదిక మీద విభజించడానికి అధికారికముగా సమర్పణ జరిగినది. గడచిన కొన్ని సంవత్సరాల అనుభవము దృష్ట్యా భాషా ప్రయుక్త రాష్ట్రాల యేర్పాటు నకు మునుపటి అభిప్రాయాలు మార్చుకొనుటకిని దేశమంతటికి ప్రయోజనకరమైన భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును వర్తింపజేసి పవిత్రము అనే సూత్రాన్ని అమలు జరిపి అభిప్రాయ

కాంగ్రెసు కార్యవర్గము భాషా ప్రయుక్త రాష్ట్రాల సూత్రాన్ని అమోదించినదన్నమాట. ఈ నిర్ణయమువలన పంజాబీ సుబా సమస్య దాదాపుగా పరిష్కారమయినట్లే; అయితే అకాలీల వంటి మతోన్మాదుల కోరికలు యింతటితో పూర్తి అయినవని గూడ చెప్పలేము. అకాలీల కోరికలకు ప్రభుత్వము గట్టిగానే ఒక హద్దును యేర్పరచక తప్పదు. ప్రస్తుత పంజాబులోని హరియానా ప్రాంతపు భవిష్యత్తును గురించి యింకను నిర్ణయించవలసి యున్నది. ఏ నిర్ణయము గూడ యేగ్రీవ అమోదాన్ని పొందలేదు; అయినప్పటికిని యిక యింతటితో పంజాబులోని భాషా వివాదాలకు, మత సురహాంకారానికి ముగింపు పలుకక తప్పదు.

భారతీయ నౌకా యాన సంస్థకు బ్రిటిష్ నౌకలు

లండన్, మార్చి 10

స్కిండియా స్టీమ్‌షిప్ కంపెనీ, బ్రిటిష్ నౌకానిర్మాణశాలల మధ్య మళ్ళీ లావాదేవీలు ప్రారంభమయినందుకు స్కిండియా స్టీమ్‌షిప్ కంపెనీ డైరెక్టరు శ్రీమతి సుమతి మొరార్జీ గ్లాస్గోలో ఇటీవల హర్షం ప్రకటించారు. స్కిండియా కంపెనీ లోనం లిక్‌గోస్ సంస్థ నిర్మించుచున్న మూడు నౌకలలో మొదటి నౌక "అలకనంద"కు శ్రీమతి సుమతి మొరార్జీ జల ప్రవేశోత్సవం జరిపారు. ఇట్లా చెప్పారు. "మా సంస్థ అధ్యక్షుడైన తిరిగే బ్రిటిష్ నౌకల సంఖ్య మళ్ళీ యెక్కువవుతున్నది. బ్రిటిష్ నౌకా నిర్మాణ సంస్థతో పునఃప్రారంభమయిన మా లావాదేవీలు ఇతోధికం కావాలని హృదయ పూర్వకంగా అభిలషిస్తున్నాను-

"భారతీయ ఆర్థికవ్యవస్థకు నౌకా పరిశ్రమ ముఖ్యం. మా ఆర్థిక వ్యవస్థకు అత్యంత ప్రధానమయిన విదేశీ ద్రవ్యాన్ని నౌకలు సంపాదిస్తవి. తనకు కావలసిన వరకులన్నిటినీ తన నౌకలలోనే ఇండియా చేరవేసుకోవాలని, తదనుగుణముగా సరుకు రవాణా నౌకలను ఇంకా యెక్కువగా ఇండియా సంతరించుకొనడమవసరము. ఇందుకు బ్రిటిష్ నౌకా నిర్మాణ సంస్థలు సహాయపడాలని కోరుతున్నాము".

స్కిండియా సంస్థతో 40 సంవత్సరాలుగా తమ సంస్థకుగల సంబంధాల పట్ల లిక్‌గోస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎ. రాస్ టెల్స్ సంతోషం వ్యక్తపరిచారు

పరవతి సౌకర్యం ఏర్పాటు చేస్తే మరో రెండు నౌకల తయారీకి తన సంస్థ వెంటనే ఆర్డర్ యిచ్చే అవకాశం కలదని లండన్‌లోని స్కిండియా కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. వి. పాఅన్నారు.

ఆబ్కారీశాఖ ఆదాయం

రు. 1.06 కోట్లు పెరుగుదల

పరిపాలనా శాఖ నివేదికలో వెల్లడి

హైదరాబాదు, మార్చి 10

ఏజెన్సీ ప్రాంతాలలోతప్ప ఆంధ్ర ప్రాంతంలోని జిల్లాలన్నిటిలోను మద్యనిషేధం అమలులోఉన్నది. తెలంగాణా ప్రాంతంలో మద్యనిషేధంలేదు.

తెలంగాణా ప్రాంతంలో ఆబ్కారీ నుండి వచ్చే ఆదాయంలో ఎంతో అభివృద్ధి కనపడుతున్నది. దానికి సంబంధించిన కొన్ని ముఖ్యాంశాలు ఈ దిగువ ఇవ్వబడ్డాయి:

(ఎ) వేలంవేయబడ్డ కల్లుదుకాణాల సంఖ్య 4,845 అద్దెపై వచ్చిన ఆదాయం రూ. 4,90,81,848 గీతపనివారి సహకార సంఘాలకు కేటాయించబడ్డ దుకాణాలు 1,466 అద్దెలవల్ల రాబడి రూ. 1,07,97,761 సారాయి దుకాణాల సంఖ్య 1,908 అద్దెల రాబడి రూ. 1,49,21,661. సారాయి పై సుంకం రూ. 1,27 16,982 ప్రస్తుత సంవత్సరానికి మొత్తం ఆబ్కారీ ఆదాయం రూ. 8,76,17,650 గత సంవత్సరం ఆదాయంపై పెరుగుదల రూ. 1,08,96,694 ఆంధ్ర ప్రాంతంలో వేలంవేసిన తిపికల్లు దుకాణాల సంఖ్య 2,812 అద్దెలవల్ల ఆదాయం 94,71,780 ప్రస్తుత సంవత్సరంలో వార్షిక అద్దెలలో గత సంవత్సరం వాటిపై సరూ. 8,17,556ల పెరుగుదల ఉన్నది.

ఆబ్కారీ బకాయాలు

1965 అక్టోబరు ప్రారంభానికి రూ. 4,87 లోట్లు బకాయాలు ఉన్నాయి. 1-10-65 నుండి 31-12-65 వరకురూ. 88,17,417లు వసూలు అయ్యాయి. అయితే గత ఆబ్కారీ సంవత్సరం ఆదేశాల పరిమితిలో రూ. 88,50,605 లే వసూలయ్యాయి. 1-1-1966 నాటికి రూ. 8 9లోట్లువసూలు కావలసి ఉన్నాయి.

బకాయాలను త్వరితంగా వసూలు చేయవలసిందిగా తెలంగాణా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వబడ్డాయి.

గీతపనివారి సహకార సంఘాలు

నేంధి దుకాణాలను కౌలుపై తీసికొనేటట్లు గీత పనివారి సహకార సంఘాలకు ప్రోత్సాహాన్నివ్వడానికి అనేక చర్యలు తీసికొనడ్డాయి. వాటిలో ఈ దిగువ తెలిపినవి మరి ముఖ్యమైనవి:

(1) 1965-66 ఆబ్కారీ సంవత్సరంలో గీత పనివారి సహకార సంఘాలకు 400 కొత్త షాపులు కౌలుకిచ్చేటందుకు నిర్ణయించబడింది.

(2) పాత గీత పనివారి సహకార సంఘాలకు లైసెన్సులు. గత సంవత్సరపు అద్దెపై రిపాపు శాతం అధికంగా వేసి ఇదివరకు పునరుద్ధరింపబడేవి. కాని 1965-66 సంవత్సరానికి గత సంవత్సరం అద్దెమీద (6 పాపు శాతానికి బదులు) 8 శాతం మాత్రమే ఎక్కువ చేసి లైసెన్సులను పునరుద్ధరించడానికి నిర్ణయించబడింది:

(3) కొత్త సంఘాల విషయంలో గత రెండు సంవత్సరాల అద్దెల సగటు పైకం అద్దెగా నిర్ణయించబడింది;

(4) కొంత నిర్వహణ మూలధనం ఇచ్చి ఈ సంఘాలకు తోడ్పడే ఉద్దేశంతో, ఋణ సహాయం క్రింద రూ. 10 లక్షల మొత్తం ప్రస్తుత సంవత్సరంలో మంజూరు చేయబడింది.

ఈ చర్యలు పాంప్రదాయక గీత పనివారి ప్రయోజనాలకు ఎంతగానో ఉపకరించగలవని ఆశింపబడుతున్నది. సహాబంది లోక కార్యక్షేత్రాలు తాగుడువల్ల కలిగే చెడుగును గురించి ప్రజలకు తెలిసేవిధంగా ప్రచారంచేయడంతోను భారత ప్రభుత్వం సహాబంది లోక కార్యక్షేత్రాల పథకాన్ని ప్రారంభించింది. ఒక్కొక్క కేంద్రానికి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయంచేయడం జరుగుతున్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మొత్తాన్ని 60:40 దామాషాలో భరిస్తాయి.

హైదరాబాదు, సికిందరాబాదు, మెదక్, జిల్లా పటన్‌చెరువు, నల్గొండ జిల్లా భోదాడ, వరంగల్లు జిల్లా ఆళేరు నగరాల లోగడ ప్రారంభింపబడిన ఐదు కేంద్రాలకు తోడుగా 1965-66 లో మరి అయిదు కేంద్రాలను నెలకొల్పడం జరిగింది.

ఇవేకాక మరికొన్ని సహాబంది లోక కార్యక్షేత్రాలను నెలకొల్పేఉద్దేశంవుంది

శాసన పూర్వక చర్యలు

తెలంగాణా ప్రాంతంలోని గీతచెట్ల కొరతను తీర్చే వుద్దేశంతోను, పొరుగు రాష్ట్రాలైన మైసూరు, మహారాష్ట్రలలో గీత గీసినందుకు లోగడ పెద్ద మొత్తంలో ఆ చెట్లకు చెల్లిస్తున్న చెట్ల పన్నును మిగిల్చే వుద్దేశంతోను ప్రభుత్వం 1937 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతపు) మద్యనిషేధ చట్టాన్ని 19-ఎ విభాగాన్ని రద్దుచేస్తూ సవరించింది. ఈ సవరణ మూలంగా ఆంధ్ర ప్రాంతంలో చెట్లనుగీసి తెలంగాణా ప్రాంతంలో అమ్మకం. నిషేధించేసుకోనేందుకుగాను లైసెన్సులు ఇవ్వటానికి ప్రభుత్వానికి అధికారం లభిస్తుంది.

దొంగసారా ఉత్పత్తిని అరికట్టే ఉద్దేశంతో ఆ పేరంటేనే వారిని కఠినంగా శిక్షించటానికి అవకాశం వుండేటట్టుగా మద్యనిషేధ చట్టాన్ని తగు విధంగా సవరించటానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

ప్రభుత్వ డిస్టిలరీలు

ప్రస్తుతానికి హైదరాబాదు నారాయణగూడాలోని ప్రభుత్వ డిస్టిలరీ, కామారెడ్డిలోని ప్రభుత్వ డిస్టిలరీ-మొత్తం రెండు ప్రభుత్వ డిస్టిలరీలు ఈ శాఖ నియంత్రణలో వున్నాయి. రెవిన్యూబోర్డు (అబ్కారీ) 1958 మార్చి నుంచి ఈ డిస్టిలరీలను నిర్వహిస్తూ నియంత్రణ చేస్తూవున్నది. ఆబ్కారీ మూవర్నెంటు వారు నాకలిగిన జనరల్ మేనేజరు ఈ రెండు డిస్టిలరీలను నిర్వహిస్తారు. వారికి నిర్వహణలో ఒక్కొక్కడిస్టిలరీలోనుఒక్కొక్క అసిస్టెంటు మేనేజరు తోడ్పడతారు. ఈ డిస్టిలరీలు రెండు చాలాపాతవి కాబట్టి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా వాటిని పునరుద్ధరించి ఆధునికీకరణ చేయటానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ఇతర రకాల సారాల ఉత్పత్తి

1965 జూన్‌లో ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతపు) ఆబ్కారీ చట్టంక్రింద ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతపు) డిస్టిలరీల నియమావళి జారీచేయబడింది.

ఈనియమావళిక్రింద వైనరీ నెలకొల్పటానికి (1) హైదరాబాదులోని మెస్సర్సు పా వాలెస్ అండ్ కంపెనీకి, (2) హైదరాబాదులోని శ్రీ రాజా మహాబూబ్‌కరణ్‌కు రెండు లైసెన్సులు జారీచేయబడ్డాయి ప్రస్తుతం నారాయణగూడా, కామారెడ్డిలోని ప్రభుత్వ డిస్టిలరీలు ఉత్పత్తిచేయనట్టి వివిధ రకాలైన సారాలుఅంటే టానిక్ వైను, వెర్మౌత్సు, స్పార్కలింగ్ వైనులు, స్టిల్ వేలిలు వైనులు వగైరాలను ఇవి ఉత్పత్తిచేస్తాయి.

మద్యనిషేధ శాఖ పునర్ వ్యవస్థీకరణ

ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధ శాఖ నిబ్బంది సంఖ్యపాన్ని ప్రభుత్వం పునర్ వ్యవస్థీకరించబూనింది. తత్ఫలితంగా ఈ దిగువ తెలిపిన ఉద్యోగాలు అదనంగా ఉంటాయి:

డివ్యూటీ కమీషనరు 1 జిల్లా మద్యనిషేధ అధికారులు 9 సబ్-ఇన్‌స్పెక్టర్లు 118 పెట్టీ ఆఫీసర్లు 215 ప్రొహిబిషన్ గార్డులు 1862 ఆఫీసు సూపరింటెండెంటు 1 యు. డి. క్లర్కులు 22 అకౌంటెంటు 1 ఎల్. డి. క్లర్కులు 89 టైపిస్టులు 10 స్టెనో టైపిస్టు 1 అటెండరు 1.

ఈ చర్య ఫలితంగా సంవత్సరానికి రూ. 22 లక్షలు మిగులుతుందని అంచనా వేయబడింది.

పైన తెలిపిన మిగులు నిబ్బందిని పోలీసు, సివిల్ సప్లయిస్, తదితర శాఖలలోనియమించుకోవడానికి ఉద్దేశింపబడింది

లేక్ చంద్ కమిటీ ముఖ్య సిఫార్సులు

1) పూర్తి మద్యనిషేధాన్ని వాయిదా దశలలో 12 సంవత్సరాల కాల పరిమితిలోపల ప్రవేశపెట్టడం;

(2) పై 12 సంవత్సరాల కాల పరిమితిలోపల. 21 సంవత్సరాలకు పైబడ్డ వ్యక్తులకు కొన్ని నిర్బంధాలతో ఎట్టి పర్మిటులేకుండా కల్లు విక్రయించడం;

(3) వేలంపాటలు రద్దుచేయడం, వాటి స్థానే లైసెన్సింగు పద్ధతి ప్రవేశపెట్టడం;

(4) దొంగసారాయి వ్యాపారాన్ని అంతమొందించ కలిగేటట్లుగా పన్ను తోపాటు కల్లు, సారాయి ధరలను తగ్గించడం;

(5) సారాయిలలో బలాన్ని సాధారణంగా 60 యు. పి కి తగ్గించడం;

(6) వైద్య కారణాలపైకాకుండా, ప్రజలకు అందుబాటులోకి 40 ఏళ్ళు పైబడ్డ వ్యక్తులకు మాత్రం ఘాటు సారాయిలకు పర్మిట్లు ఇవ్వడం.

భారతప్రభుత్వానికి ఈ క్రింది విధంగా సిఫార్సు చేయబడింది.

(1) రాష్ట్రములోని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ప్రస్తుతం ఉన్న పద్ధతులే కొనసాగింపబడతాయి. దొంగసారాయి తయారు చేయడాన్ని తదితర నేరాలను అరికట్టడానికి గట్టి చర్యలు తీసికోబడతాయి.

(2) అధికార సంస్థల సహాయంతో విద్యా, ప్రబోధం, ప్రచారాలు కొనసాగించబడతాయి

రాష్ట్ర ప్రభుత్వ సిమెంటు కోటా

హైదరాబాదు, మార్చి 10

రాష్ట్ర ప్రభుత్వానికి 15,000 టన్నుల సిమెంటుకోటా వున్నదనీ, 1966వ సంవత్సరం జనవరి మార్చి మాసాల మధ్య కాలములో 7,650 టన్నుల సిమెంటును మునిసిపాలిటీలు, విద్యాలయాలు, సిమెంటును ముడి పదార్థంగా వాడే పరిశ్రమలకు సప్లయి చేశామనీ మిగిలినదానిని విద్యుచ్ఛక్తి బోర్డు, రోడ్డు రవాణా కార్పొరేషన్, హౌసింగ్ బోర్డు వంటి సంస్థలకు కేటాయించామనీ నేడు శాసనసభలో ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్రములో సిమెంటు ధర టన్ను రు. 171-12 ఉన్నదని మంత్రి చెప్పారు.

ఎడ్పల్లి హైస్కూల్ వార్షికోత్సవము

యడ్పల్లి, మార్చి 10

యడ్పల్లి స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్ వార్షికోత్సవము ఇటీవల జరిగినది ఉపాధ్యాయులు పురస్కరించుకొని ఉదయము పది గంటలకు ఏర్పాటుగావించబడిన మహాసభకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కె. ఆర్. రాజ్ రెడ్డిగారు అధ్యక్షత వహించారు శ్రీ పాండురంగమ్ (ఉపాధ్యాయులు) గారి ప్రార్థనగీతముతో సభ ప్రారంభమైనది పాఠశాలతరపునుండి శ్రీ పాలమూర్తిగారు (ఉపాధ్యాయులు) స్వాగత పత్రము చదివినారు ప్రధానోపాధ్యాయులగు శ్రీ జ్ఞానప్రకాశంగారు పాఠశాల నివేదికను వివరించినారు. ఈ సందర్భములో శ్రీ రేణుకాదాస్ రావుగారు (యడపల్లి సర్పంచు) శ్రీ యం. పిలాంజనేయులు శ్రీ నారాయణరావు (డిప్యూటి ఇన్‌స్పెక్టరు ఆఫ్ స్కూల్స్) ప్రభృతులు పాఠశాల యొక్క అభివృద్ధిని ఆకాంక్షిస్తూ తాము ఎల్లపుడూ తమ సహకారమును అందజేయుటకు సంసిద్ధముగా నున్నామని తెలియజేసినారు

విద్యార్థిపక్ష అధ్యక్షుడు కుమార్ జమీల్ విద్యార్థుల తరపునుండి సంగించినాడు. శ్రీమార్కండేయులు (విద్యాశాఖ డిప్యూటి సెక్రటరీ జిల్లా పరిషత్)గారు తమ ఉపన్యాసములో, విద్యార్థులు అధ్యాత్మిక ధోరణిని అలవరచుకొనవలెనని, కేవలము వక్ర మార్గముల ద్వారా మార్కులు సంపాదించే కాపట్యమును విడనాడి విద్యాప్రమాణములు అభివృద్ధియి పాటుపడవలెనని ఉద్బోధించినారు. ఉపాధ్యాయులు గూడా కేవలము ధనార్జనే తమముఖ్యోద్దేశముగా పెట్టుకొని విద్యా ప్రమాణములను నిర్లక్ష్యము చేయడాన్ని నిరసించారు

శ్రీరాజిరెడ్డిగారు, విద్యాప్రమాణముల అభివృద్ధికి పోషకులు, ప్రభుత్వాధికారుల సహకారము అధికముగా ఉండవలసినదని అంగీకరిస్తూ ఆ దిశకంటే అధిక కార్యత ఉపాధ్యాయులపైనగలదని తమ ప్రసంగములో నుడివారు కాను అన్ని విధముల పాఠశాల అభివృద్ధికి తోడ్పడగలననిగూడా తెలియజేసినారు.

ప్రధానోపాధ్యాయుల కృతజ్ఞతాసమర్పణ జరిగినతర్వాత జాతీయ గీతాలాపనతో సభముగిసినది.

సాయంకాలము ఆరు గంటలకు శ్రీమార్కండేయులు జిల్లాపరిషత్ డిప్యూటి సెక్రటరీగారి చేత వివిధపోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచబడినవి-

తర్వాత దాదాపుతొమ్మిదిగంటలకు సాంస్కృతిక కార్యక్రమములు జరిగినవి ఈకార్యక్రమములలో కాళ్ళకూరి నారాయణరావుగారి వరవిక్రయాన్ని ప్రదర్శింపబడడం ఒక ముఖ్యవిశేషం. "రామదాసు" ఆశయాలకు అద్దంకులు అను రెండు చిన్న ఏకాంకికలు గూడా ప్రదర్శించబడినవి.

ప్రభుత్వ ఆహార పథకానికి నిరసనగా కలకత్తాలో హర్తాల్

బస్సు, రైలు, విమాన సర్వీసుల రద్దు

కలకత్తా, మార్చి 10

[illegible] పిలుపునందుకుని [illegible] ప్రారంభమయిం[illegible] అతివాద పార్టీలలో [illegible] కమ్యూనిస్టు [illegible] సోషలిస్టు [illegible] సోషలిస్టుపార్టీ [illegible] సోషలిస్టుపార్టీ కూడా [illegible] పడుతున్నది.

జిల్లా సంఘటన [illegible] జరపాలని ప్రభుత్వ ఆహార [illegible] తెలుపుటకూ ఈ [illegible]న్నది.

[illegible] హౌరా, [illegible] రాలు పని [illegible] తాలలో [illegible]టు చేశారు. [illegible]బస్సులు 25 [illegible]కి వెళ్ళదల [illegible]న్నాయి. [illegible]క భాగం [illegible] రైళ్ళలో [illegible]ఖ అయి [illegible] సువద [illegible] అధిక [illegible] రేవు [illegible]పులు

మద్రాసు నుండి నాల్గు ఎక్స్‌ప్రెస్ రైళ్లు

ఏప్రిల్ మొదటి తేదీనుండి

మద్రాసు, మార్చి 10

ఏప్రిల్ మొదటి తేదీనుండి అదనముగా నాలుగు ఎక్స్‌ప్రెస్ రైళ్లు మూడు ప్రాంతాలకు గేజిమీద ఒకటిమీటర్ గేజిమీద ప్రవేశపెట్టబడుతాయని సదరన్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు సి. వి. బి మీనన్ తెలిపారు (1) ఈ రైళ్ళు మద్రాసు సెంట్రల్ కొచ్చిన్ హార్బర్ మధ్య కేరళ ఎక్స్‌ప్రెస్ (2) మద్రాసు హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ (3) మద్రాసు హౌరా ఎక్స్‌ప్రెస్ (4) మద్రాసు తిరుమనాపల్లి ఎక్స్‌ప్రెస్.

శ్రీ సత్యప్రియరాయ్ అరెస్టు

కలకత్తా, మార్చి 01

అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల ఫెడరేషన్ అధ్యక్షులు శాసన మండలి సభ్యులు శ్రీ సత్యప్రియ రాయ్‌ను నేడు భారతరక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేశారు.

అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘానికూడా శ్రీరాయ్ అధ్యక్షులుగా ఉన్నారు ఆయన ఈరోజుశాసన మండలిలోకి వెళ్ళి బయటికి వస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు.

IN THE COURT OF THE CHIEF JUDGE SMALL CAUSES COURT

City of Hyderabad (A. P.)

S. C. No. 19 of 1966

Between:-

M/s. M. A. M. Fida ali & Sons
Represented by Murtuza husain.

and

Shri Krishna Reddy Deshmukh, Suryapet, Durwaram, suryapet.

To

Shri Krishna Reddy Deshmukh S/o----- Age 50 years occu pation Deshmukh and agriculturist. R/o Suryapet.

Where as the plaintiff has fild a suit against you for Rs 643-49 on 24-12-65 and where as it has been shown to the satisfaction of the said court that you are evading the service of summons inthe said suit in order to evade any liability of any decree that may be passed against you.

You are hereby required to appear in the said court on 29-3-66 at 11-00 A.M. either in person or through a duly authorised agent or pleader to answer the said suit, failing which the matter will be determined exparte.

Hyderabad
D/9-3-1966

By order of Court
Sd/
(Khwaja Muhammad Ahmad)
Advocate.

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమి కళాభవన్

సైఫాబాద్, హైదరాబాద్

ఇండియాలోని ప్రముఖకళాకారుని వద్ద లేక ప్రముఖసంస్థలో ఉన్నత శిక్షణ/ అధ్యయనం పొందుటకొరకు యోగ్యులైన కళాకారులు/ విద్యార్థులకు 1966 విద్యాసంవత్సర ప్రారంభంనుండి అనగా జూన్/జూలై నుండి 12 నెలలకు నెలకు రు. 200/- ల రెండు స్కాలర్ షిప్పులు ఇచ్చుటకై ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమి ప్రతిపాదించినది. తృప్తికరమైన పురోభివృద్ధిని బట్టి యీ స్కాలర్‌షిప్పు మరో సంవత్సరమునకు రెన్యూచేయవచ్చును.

దిగువ నుదాహరించిన యోగ్యతల పూర్తిచేయగల వ్యక్తుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

1. 1-7-66 కు అభ్యర్థి 25 సం॥ లోపు వయస్సు కలిగి వుండవలెను.
2. అభ్యర్థి పదయిన ప్రభుత్వ లలితకళాపాఠశాల లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తించబడిన పాఠశాలనుండి చిత్రరువు శిల్పములో డిప్లమా పొందియుండవలెను లేక సెలక్షన్ కమిటీచే పరీక్షింపబడు సమానమైన ఇతర యోగ్యతలు కలిగియుండవలెను.
3. అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ నివాసులై వుండవలెను.

లిఖితపూర్వకమైన దరఖాస్తులు పంపి (స్టాంపు స్వంత అడ్రసుగలకవరుతో) అకాడమి నుండి నిర్ణీతఫారము పొంది పూర్తిచేసిన దరఖాస్తులు గౌరవ కార్యదర్శికి 10-4-66 లోపు అందజేయవలెను. ఇంటర్‌వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చుపై హాజరుకావలెను.

4వ సంయుక్త వారం

"హాల్ రే ఆలా లో హో ఇట్ఇక్ లో"
"ఆప్ సి మైసె మేరి జాన్ మొహబ్బత్ కి హై"
" మైసె పాయద్ తుమ్హారె లియే అజ్నబి హుం"

దర్శన్స్:

ఏ రాత్ ఫిర్ న ఆయేగి

(వయోజనులకు మాత్రమే)

తా: పృథ్వీరాజ్, నిత్యజిత్, పద్మినీకొల్హాపూరే, శైలేష్‌కుమార్, ముంతాజ్, మధుమతి, హెలెన్.

నిర్మాత: దర్శన్ | దర్శకత్వం: బిజీ | సంగీతం: ఓ. పి. నయ్యర్

జమ్‌ఖుద్ మహల్ (పర్‌కండిషన్డ్) హైదరాబాద్

ప్యారడైజ్ (పర్‌కండిషన్డ్) సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-30, 6-30 9-30

మరియు స్టేట్ - బోరంగాబాద్ హామీద్-వాండెడ

—ఆగర్ ఫిల్మర్స్ రిలీజ్

బంగారం కంట్రోల్ నిబంధనలక్రింద లెక్కలతయారీ

న్యూఢిల్లీ, మార్చి 10

బంగారం కంట్రోల్ నిబంధనల క్రింద లైసెన్సు ఇవ్వబడిన బంగారం వ్యాపారస్థులూ, బంగారం శుద్ధిచేసేవారూ, పాత పాత్రల ప్రకారమే లెక్కలు తయారు చేయాలని కోరినట్లయితే 1965వ సంవత్సరపు బంగారం (కంట్రోల్) చట్టం అమలులోకి వచ్చినతేదీవరకు, వారు ఆ ప్రకారమే చేసేందుకు అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

లెక్కలు తయారు చేసే విషయములో బంగారం కంట్రోల్ నిబంధనల పరిజ్ఞానం కొత్తగా నిర్ణయించిన ఫారాలను ప్రవేశపెట్టడానికి మరికొంత వ్యవధి యివ్వాలని, బంగారం వ్యాపారస్థులూ మొదలయిన వారి తరపున విజ్ఞప్తులు అందినందున ఈ నిర్ణయం అరిగింది.

హైదరాబాద్-ఎ

శనివారం మార్చి 12

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు 7-45 సుగం సంగీత్ 8-00 అం-వా, 8-15 సంకీర్తనము, 8-30 విజయవాడ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము 1-00 తరుణ భారతి (విజయవాడ నుండి రిలే), 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వలె 2-01 సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-30 చమన్ చమన్ 3-00 కన్నడ లోతలకు 3-15 మరాటీ లోతలకు 3-30 జాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వలె 6-00 అం-వా, 6-05 (ఉర్దూ) 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రాంతీయ వార్తలు, 6-35 వస్తుశాంతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25ముఖ్య ప్రకటనలు, 7-30 విజ్ఞానశాస్త్ర పరిశోధన సమీక్ష జి. శివరామశాస్త్రి 7-45 నాటిక విజయవాడ నుండి రిలే) 8-00 సంస్కృత్ సాహిత్యమేలోక్ జీవన్: శ్రీ దక్ కృష్ణమృచ్ఛకటిక్ మే ప్రసంగం (హిందీ) శ్రీ లక్ష్మణ శాస్త్రి 8-10 మగం సంగీత్ 8-30 ఎస్. రహీంతో పరిచయం (ఉర్దూ) 8-30 ఢిల్లీ నుండి రిలే 8-40 సుశీలా నంజుండయ్య, జానకి అయ్యర్ 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11-00 అం-వా, 11-05 ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

11-45 గానసుధ 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వాతావరణ మాతన 2-01 గానసుధ 2-10 సంగీతరూపకములనుండి పాటలు 'అతిథిశాల' 2-30 పి. పూర్ణచంద్రరావు 3-30 హైదరాబాదుఎవలె 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాద్ ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వలె, 8-00 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు 8-55 హైదరాబాదు ఎ వలె 9-15 ఆంగ్లములో 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-05 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె-వా. 7-15 సంగీత శిక్షణ 7-30 పాలవెల్లి 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 చావలికృష్ణ మూర్తి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదు నుండి రిలే) 1-00 తరుణభారతి 1-30 అం-వా, 1-40 హిం-వా 1-50 తె-వా. 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం: 6-00 అం-వా, 6-05 వాద్య బృందం, 6-15 ప్రాంతీయ వార్తలు. 6-25 ప్రస్తుతాంశం (హైదరాబాదు నుండి రిలే), 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాదు నుండి రిలే), 7-00 తె-వా, 7-15 దీక్ష. (హైదరాబాదు నుండి రిలే) 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 విజ్ఞానవాస్త్ర సమీక్ష (హైదరాబాదు నుండి రిలే), 7-45 సమాన్ భాషలు వులు నాటిక రతన్; పి. రామమోహన్ రావు 8-00 లోతలుకోరిన పాటలు 8-30 ఢిల్లీ నుండి రిలే 8-40 లలిత సంగీతం 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే) 11-00 అం-వా 11-05 ప్రసార సమాప్తి.

...×

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్ గంజ్ - హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

హైదరాబాదు, మార్చి 10

మిరపకాయలు	275-00	285-00
ఉల్లిగడ్డ	20-00	24-00
చింతపండు	85-00	140-00
నువ్వులు	150-00	180-00
కుసుమలు	9-00	103-00
ఆముదాలు	100-00	114-00
పేరుశనగపప్పు	132-00	140-00
ధనియాలు	225-00	240-00
ఎల్లిపాయలు	65-00	99-00
పసుపుగోల	80-00	108-00
పసుపుకాడి	90-00	106-00
ఉలవలు	68-00	70-00
శెల్లము	37-00	47-000
తయిదలు	68-00	70-00
కందులు పెద్ద	75-00	85-00
కందులు చిన్న	72-00	75-00
పెసళ్ళు	85-00	90-00
మినుములు	78-00	81-00
శనగలు	120-00	123-00
పత్తిగింజలు	62-00	64-00
మినుప పప్పు	100-00	102-00
పెసర పప్పు	116-00	118-00
కందిపప్పు పెద్ద	105-00	108-00
కందిపప్పు చిన్న	94-00	96-00
శెనగపప్పు	78-00	86-00

ఫ్రాన్సులోని అమెరికా సైనిక స్థావరాలు

స్వాధీనం చేసుకొనుటకూ, నాటోలోని తమ సైన్యాల ఉపసంహరణకూ ప్రేంచి ప్రభుత్వ నిర్ణయం

పారిస్, మార్చి 10

ఫ్రాన్సులోవున్న అమెరికా, కెనడా సైనిక శిబిరాలను క్రమంగా తమ అధీనములోనికి తీసికొంటామని ఫ్రేంచి ప్రభుత్వము ప్రకటించింది. ఈ విషయాన్ని ఆయా దేశాలతో చర్చించుటకు తాము సిద్ధముగా వున్నట్లు కూడా ఆ ప్రకటన వివరిస్తున్నది.

మంత్రిమండలి సమావేశం తర్వాత అధికార ప్రతినిధి ఈ ప్రకటన చేశారు.

నాటో ఆధీనములో వున్న ఫ్రెంచి సైన్యాలను, నాటో సర్కీసులో వలు ప్రాంతాలలో వున్న సైన్యాలను ఉపసంహరించుకొంటామని కూడా వీరు ప్రకటించారు. నాటో కూటమిని సంస్కరించడం పాత పద్ధతి పని గాదు కనుక, ఈ నిర్ణయానికి వచ్చినట్లు వీరుతెల్పారు.

ఫ్రాన్సు నిర్వాం వ్యవహారాన్ని చలాయించ నిశ్చయించి ఈ నిర్ణయానికి వచ్చామని వీరు వివరించారు.

పంజాబ్‌లో పంతుళ్ల కొరత!

చండీగఢ్ మార్చి 10

పంజాబ్‌లో ఉపాధ్యాయులకు కొరత ఏర్పడి ముఖ్యంగా సైన్స్, లెక్కలు, గృహోపయోగశాస్త్రాల్లో నుశిక్షితులయిన ఉపాధ్యాయులు లభించకుండాఉన్నారు 1964-65లో 988 మంది ఉపాధ్యాయులలోనము ప్రకటనచేసుగా 287మందేలభించారు. కారణం జీతాలు తక్కువని, అడుకని సైన్స్, వ్యవసాయశాస్త్ర పట్టభద్రులు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టటానికి ముందుకు రావటములేదని తెలుస్తున్నది-

(యు-పి-ఎస్-)

22వ వారం

కావ్యమైన సంగీతం, కడుపుబ్బ నవ్వించే హాస్యంతోనిండిన అపరాధ పరిశోధక చిత్రం.

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(ఈస్టుమన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

తా: సంధ్యా, మనోజ్, మహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్ బోస్, మదన్‌పురి, హెలెన్.

దర్శకత్వం: రాజానవాతే సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

చంద్రకాంత్ నాజ్

రాయ్‌చూర్ పర్వతి

రీగల్ - లాతూర్

—విజయ రిలీజ్

నేడే చూడండి

జమీందార్

రీగల్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

—వాణి రిలీజ్

123వ రోజు

ప్రభాత్ సెలెక్టు

హైదరాబాద్ బాలారం

రోజూ 3ఆటలు: 1-45, 5-45, 9-30

రామా- వరంగల్

ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

నేడే ప్రారంభం

జగత్

సైదాబాద్, హైదరాబాద్

గారి ప్రొడక్షన్స్:

లోగుట్టు పెరుమాళ్ళు కెరుక

దర్శకత్వం: కె. ఎస్. ఆర్. దాస్

సంగీతం: కోదండపాణి

నిర్వహణ: ఎస్. భావనారాయణ

తా: శోభనబాబు, గుమ్మడి, పద్మనాభం, అల్లు రామలింగయ్య, రామకృష్ణ, రాజశ్రీ, గీతాంజలి, వాణిశ్రీ.

సెలెక్టు-బాలారమ్

జగత్

(సైదాబాద్) హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు ప్రభాత్-నిజామాబాద్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

22వ వారం

శ్రావ్యమైన సంగీతం, కడుపుబ్బ నవ్వించే హాస్యంతోనిండిన అపరాధ పరిశోధక చిత్రం.

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(ఈస్టుమన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

తా: సంధ్యా, మనోజ్, మహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్ బోస్, మదన్‌పురి, హెలెన్.

దర్శకత్వం: రాజానవాతే సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

చంద్రకాంత్ నాజ్

రాయ్‌చూర్ పర్వతి

రీగల్ - లాతూర్

—విజయ రిలీజ్

నేడే చూడండి

జమీందార్

రీగల్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

—వాణి రిలీజ్

నేడే సా॥ 2-30 కు విడుదల

విఠల్ ప్రొడక్షన్స్

అగ్గిపిడుగు

నిర్మాత, దర్శకుడు: బి. విఠలాచార్య

సంగీతం: రంజన్, నాగేంద్ర

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రాజశ్రీ, వాణిశ్రీ, ముక్కామల, నాగయ్య, కాంతారావు.

అలంకార్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

శివ మహత్తర చిత్రం

ఇలాంటి చిత్రం జీవితంలో ఒక పర్యాయం మాత్రమే వస్తుంది. ప్రతివారుచూచి ఆనందించవలసిన అత్యద్భుత పౌరాణిక చిత్రం.

ఓరియంట్-బై-నైట్

ORIENT BY NIGHT

(సూపర్ టోటల్ స్కోప్ అండ్ కలర్)

(ప్రత్యేక ఆటలకు మాత్రమే)



రాయల్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

4వ సంయుక్త వారం

నయా సంసార్స్:

ఆస్మాన్ మహల్

నిర్మాత, దర్శకుడు: కె, ఎ. అబ్బాస్

సంగీతం: కె. పి. కౌసిక్

తా: వృద్ధిరాజ్, సురేఖ, బాబాపాల్సికర్, దిలీప్ రాజ్, అన్వర్ హుసేన్, డేవిడ్, రషీద్‌ఖాను మ్యుదుల, రాడి, ఇర్షాద్ పంజతన్.

స్థానికనటులు: అనుగీత, బాబన్‌లాల్, సిద్ గవాతుల్లా, అగర్వాల్, ఇష్రత్‌సుల్తాన, సలీంఖాను.

దిల్‌షాద్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

అడ్వాన్సు బుకింగ్: ఉ॥ 11-00 గం॥ నుండి 1-00 గం॥ మధ్య

తదుపరి మార్పు: గుల్జార్ - పారంగాబాద్

నయా సంసార్స్ రిలీజ్

నేడే సా॥ 2-30 కు పునః ప్రారంభం

రవీంద్ర ఆర్టు ప్రొడక్షన్స్:

లక్షాధికారి

(కొత్త ప్రింటు) (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ, గుమ్మడి రమణారెడ్డి, నాగయ్య

దర్శకత్వం: వి. మధుసూధనరావు.

సాగర్ హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

-ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

4వ సంయుక్త వారం

(భారతాధ్యక్షుని సర్టిఫికెట్ పొందిన చిత్రం)

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

కన్ను చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు చాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా పాడాలకమైన మందులను తీసుకొనుట వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దివమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) సెక్స్ స్పెషలిస్టు కాల విధములైన గుప్తరోగము అను నయముచేసిన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులవలెనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము.... ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరిస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

టెండర్ నోటీస్

విజయవాడ-డోర్నకల్ సెక్షనులో దిగువ సూచించిన పనులకు 4-4-66 మ॥ 15-0 గం. వరకు అందువట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డబ్లింగ్) డోర్నకల్ వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరం	ప్రదేశం యూనిట్ల సంఖ్య	అంచనా విలువ	భాగంకింద చెల్లింత వలసిన పైకం: సెక్యూరిటీ డిపాజిట్	ధరావతు పైకం	మొత్తం డిపాజిట్
			రు.	రు.	రు.	రు.
1.	డాయింగ్ నెం. జిఎస్ (డబ్ల్యు)/ 88/3809 ప్రకారం మార్చబడిన టైప్ క్వార్టర్లు టైప్ I (ఎస్ఎస్) నిర్మాణం.	ఎరుపాలెం 12 యూనిట్లు	54,000/-	270/-	1080/-	1350/-

ప్రతిఫారమునకు రు. 2/- నగదు చెల్లించి దిగువ సంతకం చేసినవారి కార్యాలయంలో 19-3-66 తరువాత పొందిన నిర్దిష్ట ఫారములలో టెండర్లు సంపవలెను. టెండర్ ఫారమునకు చెల్లించిన పైకం ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు. టెండర్ ఫారం మార్చుటకు వీలులేదు.

(వి. సూర్యనారాయణయ్య)

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డబ్లింగ్; డోర్నకల్.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్, కార్యాలయం

టెండర్ నోటీసు

నెం: 4118/D1/65-1 తేది. 9-3-1966

దిగువ పేర్కొనబడిన పనులకు, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాదు డివిజన్, ప్రయివేటు డివిజన్ మరియు సికింద్రాబాదు డివిజన్‌లలో రిజిష్టరయిన కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంటాక్టు స్వరూపం	కంటాక్టు పైకం	ధరావతు పైకం 2½%	పూర్తి చేయవలసిన గడువు	టెండరు డాక్యుమెంట్ ఖరీదు	ఖరీదుతో టెండర్ డాకుమెంట్ల కొనుటకు దరఖాస్తు పంపవలసిన ఆఖరు తేదీ	టెండర్ డాక్యుమెంట్లు యిచ్చేతేది
1	2	3	4	5	6	7	8	9
1.	న్యూలోయిగూడలో 6" బ్రాంచి పీపర్ మరియు సబ్-బ్రాంచి పీపర్ ప్రతిపాదన (రి-శాల్)	k2	42,000/-	1060/-	3 నెలలు	10/-	14-3-1966	16-3-1966
2.	రెజిమెంటల్ బజార్‌లో కవర్ మరియు వాటర్ డ్రెయిన్ నిర్మాణ ప్రతిపాదన (రి-శాల్)	,,	9,690/-	242/-	ఒక నెల	5/-	,,	,,
3.	తేగంపేట, ప్రకాశంనగర్‌లో ఓపెన్ సర్వేస్ డ్రెయిన్ నిర్మాణం.	,,	4,810/-	120/-	,,	5/-	,,	,,

(1) హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్, అడిషనల్ కమీషనర్ తరపున అడిషనల్ సిటీ ఇంజనీర్‌చే 18-3-1966 సా॥ (భారత కాలమానం) 3-00 గం॥ వరకు టెండర్లు స్వీకరించి అట్టి వాటిని అదేరోజు సాయంత్రం 4-0 గం॥ తెరువబడును.

(2) షెడ్యూళ్లలో టెండర్ డాక్యుమెంట్లు ఈ కార్యాలయం నుండి 16-3-1966 సా॥ 3-00 నుండి 5-00 గం. మధ్యన పైన పేర్కొన్న 7వ కాలంలోని పైకం చెల్లించి పొందవచ్చును. అట్టి పైకమును హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ ట్రెజరీలో పైన పేర్కొన్న 8 వ కాలంలోని తేదీన చెల్లించవలెను. ఏ పరిస్థితులలోను యీ పైకం వాపసు ఇవ్వబడదు.

(3) ధరావతు పైకం సికింద్రాబాద్ డివిజన్, మున్సిపల్ ట్రెజరీలో నగదు చెల్లించి అట్టి వివరమును టెండర్ డాక్యుమెంట్లలో పేర్కొనవలెను.

(4) ఇంతకుముందు పంపించనియెడల ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను టెండర్ వెంట జతపరచవలెను.

(5) పని మధ్యలో డిటెయిల్డు స్టాండర్డు స్పెసిఫికేషన్ల ప్రకారం నిర్వహించాలి.

(6) ఏ కారణం చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ - సికింద్రాబాద్ - డివిజన్, అడిషనల్ కమీషనర్ లేక మంజూరీచేయు అధికారికి హక్కు గలదు.

(టి. ఎస్. లక్ష్మీనారాయణ)

అడిషనల్ సిటీ ఇంజనీర్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్.

8వ సంయుక్త వారం

"ఆంధ్ర తేజము తేజరిల్లిన తెలుగు బిడ్డల వీరగాథ"

ప్యాలెస్ * అంజలి
హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజూ 8 ఆటలు: 2-15, 6-00, 9-30.

లక్ష్మి వరంగల్ | పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్ | శ్రీ నరసింహా నాగార్జునసాగర్ | సుందర్ ఖమ్మంమెట్ —ఉషా విడుదల

నాలుగువేల మంది భిలాయి కార్మికుల తొలగింపునకునిర్ణయం

రాయపూర్, మార్చి 10

భిలాయి నిర్మాణ విభాగంలో పని చేస్తున్న నాలుగువేల మంది అదనపు కార్మికులను మార్చి 16వ తేదీన తొలగిస్తారని అధికారవర్గాల ద్వారా తెలియవస్తున్నది.

"పంచాయత్" పాఠకులకు శుభవార్త!

ఇంతవరకు మాస పత్రికగా వెలువడుతున్న "పంచాయత్" పక్ష పత్రికగా మారుతున్నదని తెలియచేయుటకు సంతోషిస్తున్నాము. పత్రిక మొదటి సంచిక ఉగాదినాడు, అంటే 1966 మార్చి 28వ తేదీన వెలువడుతుంది మీ ప్రతికై నిరీక్షించండి.

మేనేజర్, "పంచాయత్"
8-6-160, హైదర్‌గూడా, హైదరాబాద్.

(Kiron.)

హూగ్లీజిల్లాలో 11 ప్రదేశాలలో కర్ఫ్యూ

(మొదటి పేజీ తరువాయి)

నికి పోలీసులు, కాల్పులు జరిపారు. ఉన్నతస్థాయి పరిశీలన

ఆందోళన కరమైన బెంగాల్ పరిస్థితుల్ని నేడు కేంద్ర మంత్రివర్గం పరిశీలించింది. హోం మంత్రి శ్రీ నందా ఎప్పటికప్పుడు పరిస్థితినిపత్రిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సేన్ మండి కనుగొంటున్నారు. రేవాదాపార మంత్రి శ్రీ వి. సుబ్రహ్మణ్యం బెంగాల్ పర్యటన పాయిదా వేయబడినట్లు తెలుపబడుతున్నది.

తొలగించబడే కార్మికులకు మార్చి పదిహేనవతేదీవరకూ వేతనం ఇస్తారు. ఒక నెల నోటీసుకు బదులు నెలవేతనం ఇస్తారు.

నేడు, రేపు, ఆదివారం
ఉ॥ 10-30కు గం.కు
రాజేశ్వర్ - సికింద్రాబాద్
విశ్వమ్ ప్రొడక్షన్స్:
కుటుంబ గౌరవం
దా॥ రామారావు, పాపి॥.

వేలం

హైదరాబాద్-12, మాలకుంట ప్రకాశ్‌బాగ్‌లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి రోడ్స్, డివిజన్ కార్యాలయ ఆవరణలో 12-3-1966 ఉ॥ 11-30 గంటలకు బహిరంగ వేలంద్వారా పనికిరాని పరికరములు గడ్డపలుగులు, పారలు, తట్టలు మొదలగునవి అమ్మబడును.

ఉద్దేశ్యంగల పాటదార్లు వస్తువులను ఆఫీసు రోజులలో, పనివేళలయందు తనిఖీ చేసుకోవచ్చును.

వై. పద్మనాభం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఆర్ అండ్ బి రోడ్స్ డివిజన్, హైదరాబాద్.

నేడే 11-30 గంటలకు మార్నింగ్ షోతో గొప్ప విడుదల

తారాశంకర బందోపాధ్యాయ నవల "నా" ఆధారంగా తీయబడిన చిత్రం

డీలక్స్ ఫిల్మ్స్:

దేవర

DHARMENDRA
SHARMILA TAGORE
SHASHIKALA
DEVEN VERMA
AND
DHUMAL

తారాగణం:
ధర్మేంద్ర, షర్మిలాటాగూర్, శశికళ, దేవన్ వర్మ, ధుమల్, సులోచన.

సంగీతం: రోషన్ | నిర్మాత, దర్శకుడు: మోహన్ సేగల్

DELUX FILMS'
DEVAR
PRODUCED & DIRECTED BY MOHAN SEGAL
MUSIC ROSHAN

అశోక్ హైదరాబాద్ | ఆషా హైదరాబాద్ | నటరాజ్ సికింద్రాబాద్

నేడు, రేపు, ఆదివారం ప్రతిరోజు 4 ఆటలు: 11-30, 2-45, 6-00, 9-30

14వ తేదీ సోమవారంనుండి ప్రతిరోజు 3 ఆటలు

మరియు గుల్జార్ - బారంగాబాద్ | గుల్జార్ - ఎమ్. బీదర్ | సింధ్ లాహూర్

-మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ రిలీజ్

నేడే ఉదయం 11-00 గంటల ఆటతో విడుదల

సంగీతం రాజేశ్వరరావు
ఫొటోగ్రఫీ సెల్వరాజ్
మాటలు భమిడిపాటి రాధాకృష్ణ, గొల్లపూడిమారుతిరావు BSc. HONS

పాటలు: సి.నారాయణరెడ్డి, ఆరుద్ర, కొసరాజు, దాశరథి, శ్రీశ్రీ
కథ: నొల్లపాటి, మామిడిపూడి, యద్దనపూడి సులోచనారాణి
సినిమా అనువాదం: దుక్కిపాటి మధుసూదనరావు BA
కళా: నర్సుబాబు | జి.వి. సుబ్బారావు BA
ఎడిటింగ్: ఎం.ఎస్. మణి
నృత్యం: సుమతి కేశవ్ MA, వీరాలాల్

నేడే విడుదల

అన్నపూర్ణావారి

ఆత్మగౌరవం

నిర్మాత డి. మధుసూదనరావు BA | దర్శకుడు కె. విశ్వనాథ్ BSc

స్టుడియో శ్రీసారథీ స్టుడియోస్ హైదరాబాద్

నవయుగ విడుదల

మాటమాటలో మధురసరాగాలు... పాటపాటలో మధుమధనరాగాలు.... మనసు మనసులో మమకారాలు కలబోసి, జీవితపు నుడికారంతో మెరుగులుదిద్ది రూపొందించిన సర్వజనరంజకమైన చిత్రం

దీపక్ - (హైద్రాబాద్) | అజంతా - (సికింద్రాబాద్) | శ్రీనివాస్ - (వరంగల్)

మార్చి 11, 12, 13, శుక్ర, శని, ఆది ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11.00, 2.30, 6.00, 9.30

—ముందుగా మీ సీట్లు బుక్ చేసుకోండి—

Edited printed and published by N. Narothama- Reddy M.A for the Golkonda publications, Ltd At Golkonda printing press Hyderabad (A.p.)